క్లుప్తంగా

రూ. 2.50 లక్షల ఎల్వోసీ మంజూరు



కమ్మర్‌పల్లి: రెండు కిడ్నీలతో బాధపడుతూ నిమ్స్‌లో చికిత్స పొందుతున్న మండలంలోని ఉప్లూర్‌కు చెందిన జనగం సుజాతకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డి అండగా నిలిచారు. వైద్యం కోసం ఆదుకోవాలని బాధిత కుటుంబీకులు సునీల్ రెడ్డిని కోరడంతో స్పందించిన ఆయన ప్రభుత్వంతో చర్చించి రూ. 2.50 లక్షల ఎల్వోసీ మంజూరయ్యేలా కృషి చేశారు. దీంతో ఆపదలో అండగా నిలిచిన సునీల్‌రెడ్డికి, చెక్కు మంజూరు చేసిన ప్రభుత్వ పెద్దలకు బాధిత కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీలో చేరిక



కమ్మర్‌పల్లి: బీఆర్‌ఎస్‌కు ఇటీవల రాజీనామా చేసిన బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింత శ్రీకుమార్ బీజేపీలో గురువారం చేరారు. మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ అర్వింద్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, నాయకులు మోహన్, శ్రీనివాస్, సంజీవ్, ప్రవీణ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ యాదవ సంఘం కార్యవర్గం ఎన్నిక



కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలో శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన కార్యవర్గాన్ని సభ్యులు గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నూకల మహేశ్, ఉపాధ్యక్షుడిగా బొంబాయి సాయన్న, కార్యదర్శిగా నూకల మధు, కోశాధికారిగా ఆనంద్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు నూకల బుచ్చిమల్లయ్య, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

బాల్కొండ: రక్తదానం ప్రాణదానంతో సమానమని జలాల్‌పూర్ వీడీసీ సభ్యులు అన్నారు. గ్రామంలో స్థానిక యువకుడు శ్రీకాంత్ జన్మదినం సందర్భంగా వీడీసీ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదానం చేసిన యువకులను అభినందించారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దాతకు సన్మానం



బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియానికి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ తన వంతు సహాయంగా లక్ష రూపాయలు అందించారు. దీంతో ఆయనను నిర్మాణ కమిటీ సభ్యులు గురువారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నిర్మాణ కమిటీ సభ్యులు గంగాధర్, రాజుకుమార్, గంగారెడ్డి, దినేశ్, ప్రవీణ్, నవీన్, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలోని కేజీబీవీలో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేకాధికారిణి వినోద గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024–25 ఏడాదిలో 6 వతరగతి ప్రవేశాలకు 40 సీట్లు ఖాళీగా ఉన్నాయని అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు జిరాక్స్, బోనాఫైడ్, కుల, ఆదాయ, ఆరోగ్య ధ్రువీకరణ పత్రాలతో పాటు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలను తమ వద్ద ఉంచుకోవాలన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మోదీ నాయకత్వాన్ని బలపర్చాలి

జక్రాన్‌పల్లి: ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వాన్ని బలపరిచి రానున్న ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారీ ప్రజలను కోరారు. మండలంలోని అర్గుల్, మునిపల్లి గ్రామాల్లో గురువారం లాభర్తీ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు గద్దె భూమన్న, పద్మారావు దినేష్, జైడి గంగారెడ్డి, జగడం పోశన్న తదితరులు పాల్గొన్నారు.

పంటలకు ప్రాణం.. లీకేజీ నీరు!

- కాకతీయ కాలువ లీకేజీ నీటిని వినియోగించుకుంటున్న రైతులు
- పంపు సెట్లతో నీటి సరఫరా
- కిలోమీటర్ల మేర పైపులైన్ ఏర్పాటు



పంట పొలంలోకి వస్తున్న నీరు



లీకేజీ నీటి ఆధారంగా ఏర్పాటు చేసుకున్న పంపు సెట్లు

బాల్కొండ: ఎస్సారెస్పీ నుంచి కాకతీయ కాలువ ద్వారా కొనసాగే లీకేజీ నీరు పంటలకు ప్రాణం పోస్తోంది. కాకతీయ కాలువ ద్వారా ప్రాజెక్టు నుంచి గత నెలాఖరు వరకు నీటి విడుదల చేపట్టి నిలిపేశారు. నాటి నుంచి కాలువ ద్వారా రోజుకు 50 క్యూసెక్కుల చొప్పున లీకేజీ నీటిని వదులుతున్నారు. ప్రతి రోజు కాకతీయ కాలువ ద్వారా 50 క్యూసెక్కుల నీటిని వదిలే ప్రత్యేక జీవో కూడా ఉంది. ఆ నీటి ఆధారంగా కాకతీయ కాలువకు ఇరువైపులా పంట భూములు ఉన్న రైతులు పంపుసెట్లను అమర్చుకుని నీటిని వినియోగించుకుంటున్నారు. కాకతీయ కాలువ తవ్వకం కోసం విలువైన భూములు, చెరువులు కోల్పోవడంతో ఆ గ్రామాల రైతులకు పంపుసెట్లు అమర్చుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది. నియోజకవర్గంలోని మెండోరా, ముప్కాల్, ఏర్గట్ల, కమ్మర్‌పల్లి మండలాల రైతులకు ఈ లీకేజీ నీరు ఉపయోగపడుతోంది.

సీజన్ ప్రారంభం వరకు..

ఎస్సారెస్పీ నుంచి ఖరీఫ్ సీజన్‌లో కాల్వల ద్వారా నీటి విడుదల ప్రారంభం వరకు లీకేజీ నీటిని కొనసాగిస్తారు. దీంతో రైతులు ఖరీఫ్‌లో కూడా ముందస్తు పంటలు సాగు చేసుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుంది. పంపు సెట్లను అమర్చుకొని 4 నుంచి 5 కిలోమీటర్ల దూరం పైపులైన్ వేసుకుని నీటిని రైతులు వినియోగించుకుంటున్నారు. వరి పంటతో పాటు, సజ్జ, నువ్వు పంటలకు కూడా ప్రస్తుతం నీరందుతోంది. కాకతీయ కాలువ ఆధారంగా జిల్లా పరిధిలో 2,500 పంపు సెట్లు ఉన్నట్లు ప్రాజెక్టు అధికారుల రికార్డులు తెలుపుతున్నాయి. లీకేజీ నీటిని నిరంతరం కొనసాగించాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

లీకేజీ నీరే ఆధారం..



ఎస్సారెస్పీ నుంచి కాకతీయ కాలువ ద్వారా వదిలే లీకేజీ నీటి ఆధారంగానే పంటలను సాగు చేసుకుంటున్నాం. ప్రతి ఏడాది నీటిని వదులుతున్నారు. దీంతో చివరి వరకు పంటలు ఎండిపోకుండా దక్కుతున్నాయి. ప్రస్తుత ఏడాది కూడా లీకేజీ నీరు రావడం ఆనందంగా ఉంది. – అమీన్‌రెడ్డి, ఆయకట్టు రైతు, నాగంపేట్

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరికలు

- ప్రభుత్వ టీఎస్ ఎండీసీ చైర్మన్ అనిల్



పార్టీలో చేరిన వారితో ఈరవత్రి అనిల్

బాల్కొండ: కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై పలు పార్టీల నాయకులు, ప్రజా, కుల సంఘాల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని టీఎస్ ఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్ అన్నారు. మండలంలోని కిసాన్‌నగర్‌లో ఉన్న తన నివాసంలో ఏర్గట్ల మండల కేంద్రానికి చెందిన ముదిరాజ్ సంఘ సభ్యులు కాంగ్రెస్‌లో గురువారం చేరారు. వీరికి ఆయన కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో ముదిరాజ్ మండల అధ్యక్షుడు జుంగల గంగారాం, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు తుపాకుల శ్రీనివాస్ గౌడ్, జుంగల బాజన్న, జోగు చిన్నయ్య, శ్రీనివాస్, ఎట్టం పోశెట్టి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో ఏర్గట్ల జెడ్పీటీసీ రాజేశ్వర్, నాయకులు పాల్గొన్నారు.

భీమ్‌గల్‌లో మహిళా శక్తి వందన్ అభియాన్



భీమ్‌గల్: మండల కేంద్రంలో బీజేపీ నాయకులు మహిళా శక్తి వందన్ అభియాన్ కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. కార్యక్రమానికి జిల్లా ఫ్లోర్ లీడర్ స్రవంతిరెడ్డి హాజరై మాట్లాడారు. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల పై గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో నిజామాబాద్ కౌన్సిలర్ సుధీర్, పట్టణ అధ్యక్షుడు యోగేశ్వర నర్సయ్య, సంధ్య రాజు, ఉప్పాల నవీన్, నామాల వెంకటేశ్, పఠాని ప్రవీణ్, లక్ష్మీనారాయణ, మహిళలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

- జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్‌రావు



కార్యదర్శులతో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రావు

మోర్తాడ్: ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్‌రావు సిబ్బందిని ఆదేశించారు. ధాన్యం నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. మోర్తాడ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం పరిశీలించి సెక్టార్ పరిధిలోని కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ట్రాక్‌షీట్‌లను తీసుకొచ్చి ట్యాబ్‌లోని ఓపీఎంఎస్‌లో ఎంట్రీ చేయాలని సూచించారు. ఆయన వెంట క్లస్టర్ అధికారి ఎం. శ్రీనివాస్, మానిటరింగ్ అధికారి నర్సింగరావు తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మికం

రామాయణ సప్తాహం ప్రారంభం



నిజామాబాద్ సిటీ: నగరంలోని న్యాల్‌కల్‌రోడ్డు కోదండ రామస్వామి ఆలయంలో గురువారం టీటీడీ దేవస్థానం ఆధ్వర్యంలో రామాయణ సప్తాహం ప్రారంభించినట్లు ఆర్గనైజర్ వేదాంతం సీతారామచంద్రమూర్తి తెలిపారు. ఈ నెలా 16వరకు ప్రతిరోజు సాయంత్రం 6.30 గంటలకు వివిధ అంశాలపై రామాయణంపై సమగ్ర ఉపన్యాస సప్తాహం జరుగుతుందన్నారు.



సాయిబాబా ఆలయంలో అన్నదానం

నిజామాబాద్‌రూరల్: మండలంలోని మాధవనగర్ గ్రామంలోగల సాయిబాబా ఆలయంలో గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆలయ ఈవో శ్రీరామ్‌రవీందర్ మాట్లాడుతూ.. ఆలయంలో ప్రతి గురువారం అన్నదానం ఉంటుందని, అదేవిధంగా సాయిబాబా విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 17న శ్రీరామనవమిని వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు వివరించారు. కార్యక్రమానికి భక్తులు తరలిరావాలని కోరారు.

రైతులకు బోనస్ ఇవ్వాల్సిందే!

నిజామాబాద్‌నాగారం: రైతులకు క్వింటాలు పంటకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ ఇవ్వాల్సిందేనని బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్దన్ అన్నారు. బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే ప్రభుత్వం తూతూ మంత్రంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిందని ఒక ప్రకటనలో తెలిపారు. వరికోతలు ప్రారంభమై ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోకి చేరిన కూడా ప్రభుత్వం ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కొనుగోళ్లు ఎప్పుడు చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మిల్లులు అలాట్‌మెంట్ చేయకపోవడంతో రైతుల వద్ద దళారులు తక్కువ ధరకు పంటను కొంటున్నారన్నారు. గత ఎన్నికల సమయంలో రైతులకు క్వింటాలుకు రూ. 500ల బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందని, వెంటనే హామీని అమలు చేయాల్సిందేన్నారు. ఇప్పుడు కొనుగోళ్లు చేస్తే రైతులకు బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే కారణంతో ఇప్పటి వరకు ధాన్యం కొనుగోళ్లు చేపట్టడం లేదన్నారు.

రైతులపై ప్రభుత్వానికి ప్రేమ ఉంటే వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

ఘనంగా రంజాన్ వేడుకలు



వర్నిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు



వేల్పూర్‌లో ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి



ఆర్మూర్‌లో ముస్లిములకు శుభాకాంక్షలు తెలుపుతున్న వినయ్‌రెడ్డి

సాక్షి, నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజక వర్గాల్లో రంజాన్ వేడుకలను ముస్లిములు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిములు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ప్రేమ, సోదరభావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమని పలువురు మత పెద్దలు తెలిపారు. ఆర్మూర్‌లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌కుమార్‌రెడ్డి, పాతంగల్ మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి, బాల్కొండలో ప్రభుత్వ మాజీ విప్, టీఎస్‌ఎండీసీ చైర్మన్ అనిల్, మాక్లూర్, నందిపేటలో జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు ముస్లిములకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. వేల్పూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రార్థనల్లో బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు. పోలీసులు దర్గాల ఎదుట బందోబస్తు నిర్వహించారు.



జానకంపేటలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



నందిపేట్‌లో ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



రుద్రూర్‌లో శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



మాక్లూర్‌లో ముస్లింలతో జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు



పెర్కిట్‌లో శుభాకాంక్షలు తెలుపుతున్న వినయ్‌రెడ్డి



పాతంగల్‌లో సురేందర్‌రెడ్డి



తిమ్మాపూర్‌లో ప్రార్థన తర్వాత సమావేశమైన ముస్లింలు



బోధన్‌లో ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు



నవీపేటలో..



కమ్మర్‌పల్లి మండలం కోనసముందర్‌లో..

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్

పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

- స్క్రీన్-1 – మైదాన్(హిందీ)- 10.00, 10.25, లవ్‌గురు (తెలుగు)-01.50 శ్రీరంగనీతులు -7.40 గాడ్జిల్లా ఎక్స్ కాంగ్(3డీ-తెలుగు)-5.00
- స్క్రీన్-2 – టిల్లు స్క్వేర్ (తెలుగు) - 10.00, 4.25, 10.50 ది ఫ్యామిలీ స్టార్ -01.00, 7.25
- స్క్రీన్-3 – బడేమియా చోటే మియా (తెలుగు)- 11.50, 6.30, గీతాంజలి మళ్లీ వచ్చింది - 3.25, 10.05
- స్క్రీన్-4 – గీతాంజలి మళ్లీ వచ్చింది - 10.15 మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)- 1.20, 10.35 లవ్‌గురు-04.15, 7.25

మార్గదర్శి.. మహాత్మా పూలే

- జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో పలువురు ప్రజాప్రతినిధులు



డొంకేశ్వర్‌లో పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు, నాయకులు

సాక్షి నెట్‌వర్క్: సామాజిక సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే దేశానికి మార్గదర్శనం చేసిన మహనీయుడని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు అన్నారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజక వర్గాల్లో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేల్పూర్‌లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పూలే జయంతి వేడుకలకు బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాల్కొండ మండలం కిసాన్‌నగర్‌లో ప్రభుత్వ మాజీ విప్, టీఎస్ ఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆర్మూర్‌లో దళిత సంఘాల నాయకులు, సాలూర మండల కేంద్రంలో అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం సభ్యులు, బోధన్‌లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మోస్రాలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నాయకులు, కోటగిరిలో మాలమహానాడు నాయకులు, రుద్రూర్‌లో బీజేపీ నాయకులు, డొంకేశ్వర్‌లో పలు రాజకీయ నాయ కులు, మాక్లూర్‌లో కాంగ్రెస్ నాయకులు జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నిర్వహించారు.



బాల్కొండ మండలం కిసాన్‌నగర్‌లో నివాళులు అర్పిస్తున్న టీఎస్ ఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్



బోధన్‌లో ఉపాధ్యాయ సంఘం నాయకులు



ఆర్మూర్‌లో నివాళులు అర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు



వేల్పూర్‌లో ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి



మోస్రాలో కాంగ్రెస్ నాయకులు



రుద్రూర్‌లో..



మాక్లూర్ మండలం రాంచంద్రాపల్లిలో



కమ్మర్‌పల్లిలో మండల కేంద్రంలో..



సాలూర మండల కేంద్రంలో..